క్లుప్తంగా

రేపు రోటరీ బ్లడ్ సెంటర్ ప్రథమ వార్షికోత్సవం

పెద్దాపురం: స్థానిక రోటరీ బ్లడ్ సెంటర్ ప్రథమ వార్షికోత్సవాన్ని ఈనెల 6వ తేదీ శుక్రవారం నిర్వహించనున్నట్టు ఆ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మల దొరబాబు, పీఎస్ఎస్ మూర్తి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దాతలు మట్టే సత్యప్రసాద్, శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో గత ఏడాది డిసెంబర్ 29న రూ.1.20 కోట్లతో రోటరీ బ్లడ్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. శుక్రవారం సాయంత్రం ఆరు గంటలకు జరిగే ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా హాజరుకానున్నారని వారు తెలిపారు.

కబడ్డీ టోర్నమెంట్ విజేతగా 'వీవీఎస్'


విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్

కొత్తపల్లి: పిఠాపురంలో పోలీసుశాఖ నిర్వహించిన పోలీస్ సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో స్థానిక వీవీఎస్ కళాశాల విద్యార్థులు సీనియర్ కబడ్డీ టోర్నమెంటులో బుధవారం విజేతగా నిలిచారు. విజేతగా నిలిచిన విద్యార్థులను విద్యాసంస్థల కరస్పాండెంట్ అనిశెట్టి కృష్ణారెడ్డి అభినందించారు.

సాగరం చెంతనే.. సాగు వనం


ఉప్పాడలో సాగరం చెంతనే ఉన్న పచ్చని పొలాలు

పిఠాపురం: ఓ వైపు నీలి సంద్రం మరోపక్క పచ్చని పంట పొలాలు. వీటి మధ్య నల్లటి రోడ్డు ఇదెక్కడో కాదు ఉప్పాడ తీరంలో మరెక్కడా లేని విధంగా కనిపించే ప్రకృతి రమణీయత. పిఠాపురంలో బుధవారం నిర్వహించిన పోలీస్ సంప్రదాయ సంక్రాంతి క్రీడోత్సవాల్లో కొత్తపల్లి మండల మహిళా పోలీసులు ఈ సుందర దృశ్యాన్ని ఆవిష్కరించి పలువురి మన్ననలు పొందారు.

ఘనంగా బ్రెయిలీ దినోత్సవం


లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కొత్తపల్లి: మండలంలోని ఉప్పాడలో ఉన్న ప్రత్యేక అవసరాలు గల బాలబాలికల విద్యావిభాగం ఉప భవిష్యత్తు కేంద్రంలో బుధవారం ప్రపంచ బ్రెయిలీ దినోత్సవాన్ని నిర్వహించారు. లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో స్వర్ణకుమారి, ఐఆర్పీ మేరీ, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆపరేషన్.. శునకం..

- వీధికుక్కల సంతతి పెరగకుండా నిర్ణయం
- ఆపరేషన్లు చేసేందుకు ముందుకు వచ్చిన స్వచ్ఛంద సంస్థ
- ఫిబ్రవరి నుంచి ఆపరేషన్లు చేసేలా కౌన్సిల్ తీర్మానం
- చైర్‌పర్సన్ అధ్యక్షతన శానిటరీ, కాంట్రాక్టరు కమిటీ సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్లు

సామర్లకోట: వీధి కుక్కల సంతతి పెరగకుండా చేయాలని నిర్ణయించినట్టు చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, వైస్ చైర్మన్ ఊబా జాన్‌మోజెస్ తెలిపారు. పశుసంవర్ధక శాఖ అధికారులతో చైర్‌పర్సన్ చాంబర్‌లో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. పట్టణ పరిధిలో కుక్కలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని కుక్కలకు ఆపరేషన్లు చేసి సంతతి పెరగకుండా చూడాలని చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ పశు సంవర్ధక శాఖ అధికారులకు సూచించారు. కుక్కల ఆపరేషన్ నిర్వహణకు సుమారు రూ.30 లక్షల వరకు ఖర్చవుతుందని పశుసంవర్ధక శాఖ ఏడీ తాతయ్య తెలిపారు. కుక్కలకు ఆపరేషన్లు చేయించడానికి ఒక స్వచ్ఛంద సంస్థ ఉందని, దాని నిర్వాహకుడు శ్యామ్‌తో చర్చించి వీధి కుక్కలను తీసుకు వెళ్లి వాటికి ఆపరేషన్లు చేసి తిరిగి తీసుకు వచ్చే బాధ్యతను స్వీకరించాలన్నారు. దానికి అయ్యే ఖర్చును మున్సిపాలిటీ భరిస్తుందని చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్లు తెలిపారు. ఈ మేరకు ఈనెలలో కౌన్సిల్ తీర్మానం చేసి నిర్ణయం తెలియజేస్తామని తెలిపారు. ఫిబ్రవరి మొదటి వారంలో ఆపరేషన్లు ప్రారంభించేలా చూడాలని కౌన్సిలర్లు పిట్టా సత్యనారాయణ, సేపేని సురేష్, మర్రి శేషారావు, నేతల హరిబాబులు డిమాండ్ చేశారు.

సెప్టిక్ ట్యాంకర్ల వ్యర్థాలపై ఆగ్రహం..

మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సెప్టిక్ ట్యాంకర్ల యజమానులు వ్యర్థాలను పిఠాపురం రోడ్డులోని ఏలేరు, గోదావరి కాలువల్లో, ఇళ్ల మధ్య ఉన్న పంట కాలువలో విడిచిపెడుతున్నారని కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సెప్టిక్ ట్యాంకర్ల నిర్వాహకులతో సమావేశం నిర్వహించి గోతులను లీజుకు తీసుకొని వ్యర్థాలను వాటిలో విడిచి పెట్టాలని చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లు ఆదేశించారు. అయితే గతంలో తమకు స్థలం ఇస్తామని హామీ ఇస్తే చలానా రూపంలో ఏడాదికి రూ.వెయ్యి చొప్పున చెల్లిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. అయితే తమ కౌన్సిల్‌కు దీనిపై ఎటువంటి సమాచారం లేదని చెప్పారు. మున్సిపాలిటీ క్వారీ గోతులను లీజుకు తీసుకొని వాటిని నిర్వాహకులకు ఇస్తుందని, దానికి సంబంధించి మున్సిపాలిటీ నిర్ణయించిన రుసుం చెల్లించాలన్నారు. ఆ విధంగా చెల్లించి వాహనాలే పట్టణంలో ఉంటాయని, మిగిలిన వాహనాలను సీజ్ చేస్తామని వైస్‌చైర్మన్ హెచ్చరించారు.

కౌన్సిల్ తీర్మానం చేసిన పనులు పూర్తి చేయాలి

మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మానం చేసిన పనులకు టెండర్లు పిలిచి పూర్తి చేయాలని కౌన్సిలర్లు నేతల హరిబాబు, సేపేని సురేష్, పిట్టా సత్యనారాయణ డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కమిటీ, శానిటేషన్ కమిటీల సమావేశం చైర్‌పర్సన్ చాంబర్‌లో నిర్వహించారు. అదే విధంగా పట్టణ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా శానిటరీ వర్కర్లకు పనిముట్లు అందజేయాలని సభ్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్, డీఈ హుస్సేన్, మండల పశువైద్యాధికారి వర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాసరావు, కౌన్సిలర్లు స్వయంవరపు వీరభద్రరావు, పిట్టా సత్యనారాయణ, నేతల హరిబాబు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

పీబీ దేవంలో గడపగడపకూ మన ప్రభుత్వం


పీబీ దేవం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వంలో దవులూరి దొరబాబు

సామర్లకోట: రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించడానికి రాష్ట్ర వ్యాప్తంగా గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించినట్టు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. బుధవారం సాయంత్రం మండల పరిధిలో పీబీ దేవం గ్రామం భాస్కర్ కాలనీలో ఎంపీటీసీ సభ్యుడు మలకల సూరిబాబు, సొసైటీ అధ్యక్షుడు మలకల వరహాలబాబులతో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా దొరబాబు విలేకర్లతో మాట్లాడుతూ గడప గడపకూ తిరిగిన సమయంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించేలా అధికారులు కూడా భాగస్వామ్యులు అవుతున్నారని చెప్పారు. అర్హత ఉండి పథకాలు అందక పోతే అధికారులతో సమన్వయం చేసుకొని వారికి న్యాయం చేసేలా చేస్తామని తెలిపారు. దీనిలో భాగంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి మరోసారి మద్దతు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించాలనే జగన్‌మోహన్‌రెడ్డి కల నిజమైందన్నారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయని లబ్ధిదారులు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, గ్రామ సర్పంచ్ నీలపాల సూరిబాబు, ఎంపీటీసీ సభ్యుడు డాక్టరు వై.ప్రసాదరావు, పంచాయతీ కార్యదర్శి రామ్‌నాథ్, పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంధత్వం ఉన్న ప్రతి ఒక్కరి ఆశా స్వప్నం బ్రెయిలీ


బ్రెయిలీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఈఓ తదితరులు


శాంతివర్ధనలో బ్రెయిలీ జన్మదిన కేక్ కట్ చేస్తున్న అంధ విద్యార్థులు


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ

పెద్దాపురం: అంధత్వం కల్గిన ప్రతి ఒక్కరి ఆశా స్వప్నం లూయిస్ బ్రెయిలీ అని పెద్దాపురం మండల విద్యాశాఖాధికారి సీహెచ్‌వీవీ సత్యనారాయణ, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ కాశీకృష్ణ అన్నారు. బ్రెయిలీ జయంతి వేడుకలు బుధవారం స్థానిక భవిత కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. భవిత ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన జయంతి సభలో వారు మాట్లాడుతూ అంధత్వం కల్గిన ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగునింపిన బ్రెయిలీ సేవలను వారు కొనియాడారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహాత్మాగాంధీ మున్సిపల్ పాఠశాల హెచ్ఎం శివజ్యోతి, భవిత ఉపాధ్యాయుడు పాల్గొన్నారు.

శాంతివర్ధనలో..

మండలంలోని పులిమేరు శాంతివర్ధన విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో బ్రెయిలీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ రాయవరపు వీరబాబు, ప్రిన్సిపాల్ సత్యల ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులతో బ్రెయిలీ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. తొలుత బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని అంధ విద్యార్థులతో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఓ వేణు, బాబీ, శివ, అప్పలరాజు, శ్రీనివాస్, సిబ్బంది, విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు పాల్గొన్నారు.

అంధుల అక్షర ప్రదాత బ్రెయిలీ

సామర్లకోట: లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా స్థానిక భవిత కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి వై శివరామకృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లూయీ బ్రెయిలీ జీవిత చరిత్రను వివరించారు. ఈ మేరకు విద్యార్థులకు వివిధ పోటీలు ఏర్పాటు చేసి ఎంఈఓ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భవిత టీచర్లు అనిత, పద్మ, సీఆర్పీలు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట


పీబీ దేవం మత్స్యకారులకు సబ్సిడీపై మోపెడ్‌లు, ఐస్ బాక్స్‌లు అందజేస్తున్న దవులూరి దొరబాబు

సామర్లకోట: రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు పెద్దపీట వేస్తోందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంలో పీబీ దేవం గ్రామంలోని మత్స్యకార సొసైటీ సభ్యులకు బుధవారం మోపెడ్‌లు, ఐస్ బాక్సులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోపెడ్‌లపై ప్రయాణం చేసే సమయంలో రక్షణగా ఉండడానికి హెల్మెట్లు కూడా ఇచ్చామని, వాటిని ఉపయోగించాలన్నారు. యూనిట్ విలువ రూ.75 వేలు ఉండగా రూ.30వేలు సబ్సిడీతో, రూ.45 వేలు లబ్ధిదారులకు చెల్లించేలా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పీబీ దేవం గ్రామంలో ఆరుగురు మత్స్యకారులకు వాహనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార అధికారి పీవీ సత్యనారాయణ, అసిస్టెంట్ డైరెక్టర్ కె.కరుణాకరరావు, వేట్లపాలెం మత్స్యశాఖ అధికారి కె.ప్రకాశరావు, పీబీ దేవం మత్స్యశాఖ అసిస్టెంట్ దేగల మౌనిక, ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, ఎంపీటీసీ సభ్యులు మలకల ప్రభాకరరావు, డాక్టర్ వై.ప్రసాదరావు, సొసైటీ అధ్యక్షుడు మలకల వరహాలబాబు, గ్రామ సర్పంచ్ నీలపాల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వేట్లపాలెంలో ముగ్గుల పోటీలు


వేట్లపాలెంలో ముగ్గులను పరిశీలిస్తున్న సీఐ దుర్గాప్రసాద్

సామర్లకోట: సంప్రదాయ సంక్రాంతిని ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని సామర్లకోట సీఐ కె.దుర్గాప్రసాద్ పిలుపు నిచ్చారు. మండల పరిధిలో వేట్లపాలెం గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. యువత సంక్రాంతి సందర్భంగా కబడ్డీ, ఖోఖో, క్రికెట్ వంటి క్రీడలపై దృష్టి సారించాలన్నారు. పేకాట, కోడి పందాలకు దూరంగా ఉండా లన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సంప్రదాయ సంక్రాంతిలో భాగంగా ప్రతీ గ్రామంలో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేస్తామన్నారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సీహెచ్ వెంకటలక్ష్మి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

9న అప్రెంటిస్ మేళా

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): ఐటీఐ ఉత్తీర్ణులైన విద్యార్థులకు కాకినాడ ప్రభుత్వ ఐటీఐలో ఈనెల 9న ప్రైమ్ మినిస్టర్ అప్రెంటిస్ మేళా నిర్వహిస్తున్నట్టు ఆ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాలవర్మ బుధవారం తెలిపారు. కాకినాడతో పాటు అమలాపురం, రాజమహేంద్రవరం జిల్లాలకు చెందిన ఐటీఐ ఉత్తీర్ణత, ఎన్‌టీసీ సర్టిఫికెట్ కలిగిన అభ్యర్థులు హాజరుకావచ్చని, ప్రముఖ పరిశ్రమలు వచ్చి అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారన్నారు. వివరాలకు సెల్: 63038 75609ను సంప్రదించవచ్చన్నారు.

ట్రాన్స్‌జెండర్లకు కౌన్సెలింగ్

కాకినాడ క్రైం: టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ నాయక్ బుధవారం 15 మంది ట్రాన్స్‌జెండర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. బలవంతపు వసూళ్లకు పాల్పడవద్దని, కళాశాల విద్యార్థులు, సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలగనివ్వొద్దని సూచించారు.

సంక్రాంతి కళకళలు


పల్లెటూరి పూరి గుడిసె

పిఠాపురం: సంక్రాంతి పది రోజులు ముందుగానే వచ్చింది. డూడూ బసవన్నల సందడి, నోరూరించే పిండి వంటలు, భోగి మంటలు, కోడి పుంజుల అరుపులు, పిల్లల ఆటలు ఇలా సంక్రాంతిని తీసుకు వచ్చాయి పోలీసులు నిర్వహించిన సంక్రాంతి సంబరాలు. ఇక్కడ ఏర్పాటు చేసిన సంప్రదాయ వంటకాలు, ప్రకృతి వ్యవసాయం, గంగిరెద్దు, బొమ్మలకొలువు, పల్లెటూరి పూరి గుడిసె ఇలా పలు ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. చూడటానికి భూమికి జానెడు లేదు తల్లి కంటే పొట్టిగా దూడలు అందరినీ అబ్బురపరిచాయి. గొల్లప్రోలు మండలం చేబ్రోలుకు చెందిన ఓరుగంటి చక్రధరుడుకు చెందిన పుంగనూరు ఆవు దూడలు చూపరులను ఔరా అనిపించాయి.


పుంగనూరు ఆవుదూడ


సహజ సిద్ధంగా పండించిన పంటలు

చేనేత కార్మికులకు అండగా సంఘం సేవా కార్యక్రమాలు


చేనేత కార్మికుడికి ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న రాజబ్బాయి తదితరులు

పెద్దాపురం: పట్టణ చేనేత కార్మికులకు అండగా ఉంటామని చేనేత వర్గాల ముప్పన రామారావు కల్యాణ మండపం కమిటీ అధ్యక్షుడు జెట్టి వీరవెంకట సత్యనారాయణ (రాజబ్బాయి) అన్నారు. కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సంఘ సభ్యుడైన వీర్రాజుపేటకు చెందిన చేనేత కార్మికుడు కర్రా అప్పారావు పక్షవాతానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో సంఘం తరపున కుటుంబ సభ్యులకు రూ.పదివేల ఆర్థిక సాయాన్ని ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రాజబ్బాయి మాట్లాడుతూ తమ సంఘం తరపున చేనేత వర్గాలకు సంబంధించిన అవసరమైన వారికి ఆర్థిక సాయం, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా చేనేత కార్మికుడు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు రూ.పదివేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భావిశెట్టి సత్యన్నారాయణ, చల్లా బ్రహ్మాజీరావు, నక్కిన భద్రరావు, దొర భాస్కరరావు, అల్లాడి రామకృష్ణ, చల్లా సత్యనారాయణ, బొమ్మన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా శామ్యూల్ సుదీప్


పెద్దాపురం మండల ఫాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం

పెద్దాపురం: మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా నంగిన శామ్యూల్ సుదీప్ ఎన్నికయ్యారు. అసోసియేషన్ నూతన కార్యవర్గ ఏర్పాటును బుధవారం మండలంలోని తిరుపతి క్రీస్తు ప్రార్థనా మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా శామ్యూల్ సుదీప్ (తిరుపతి), జీవీ రత్నం(పెద్దాపురం) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కె.నవజీవనరాజు(పెద్దాపురం), సహాయ కార్యదర్శిగా పి.ఆనంద్‌కుమార్(కాండ్రకోట), సహాయ కార్యదర్శిగా బి.యోసేపు(మర్లావ), కోశాధికారిగా ఐ.ప్రేమరాజు (ఆర్‌బీ కొత్తూరు), కార్యవర్గ సభ్యులుగా ఏ.సత్యానందం(ఆర్‌బీ కొత్తూరు), పి.డేవిడ్‌రాజు (పెద్దాపురం), రాజేష్ నోబుల్(జి.రాగంపేట), పి.కిశోర్(పెద్దాపురం), ఎస్.శామ్యూల్ గ్రహం (పెద్దాపురం), రాణి ప్రసాద్ (మర్లావ)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

సామర్లకోట: హుస్సేన్‌పురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పురుగు మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. హుస్సేన్‌పురం గ్రామానికి చెందిన మార్ని అబ్బులు(42) ఆర్థిక ఇబ్బందులతో గత నెల 27న పురుగు మందు తాగాడు. స్థానికులు అతడిని కాకినాడ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్టు సీఐ కె. దుర్గాప్రసాద్ తెలిపారు. కేసు నమోదు చేసి ఆయన దర్యాప్తు చేస్తున్నారు.

మోటారు సైక్లిస్టుకు గాయాలు

సామర్లకోట: స్థానిక రైల్వే గూడ్స్ షెడ్ రోడ్డులో మోటారు సైకిల్, లారీ ఢీ కొనడంతో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం.. స్థానిక వీర్రాఘవపురానికి చెందిన పలసపూడి భద్రరావు(55) బుధవారం సాయంత్రం మోటారు సైకిల్‌పై వెళుతుండగా విజయవాడ నుంచి కాకినాడ వెళుతున్న లారీ ఢీ కొంది. దాంతో మోటారు సైకిలు నుజ్జునుజ్జయ్యింది. భద్రరావు తీవ్రంగా గాయపడటంతో హెచ్‌సీ రాజు 108లో కాకినాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి సామర్లకోట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ల కానుక

- మండలంలో 12,760 మందికి
- రూ.3.51కోట్ల ప్రయోజనం
- బూటకపు ప్రచారాన్ని మానుకోవాలి
- ఎమ్మెల్యే దొరబాబు


లబ్ధిదారులకు పింఛన్ అందిస్తున్న ఎమ్మెల్యే దొరబాబు


సామర్లకోటలో నూతన పింఛన్లు అందజేస్తున్న ఆవాల రాజేశ్వరి


నూతన పింఛన్లను అందజేస్తున్న చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్


కాకినాడ ఆసుపత్రిలో పింఛన్ అందజేస్తున్న వలంటీర్ వీరబాబు

కొత్తపల్లి: అర్హులైన ప్రతి ఒక్కరికీ వైఎస్సార్ పింఛన్ కానుక ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. పింఛన్ల పతకంలో భాగంగా పెంచిన నగదుతో కలిపి లబ్ధిదారులకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో మంగళవారం రాజమహేంద్రవరంలో ముఖ్యమంత్రి ప్రారంభించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కొత్తగా మంజూరైన పింఛన్లు ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళలు, మత్స్యకారులు, చర్మకారులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ఇప్పటి వరకూ ఇస్తున్న పింఛన్లకు రూ.250 పెంచి మొత్తాన్ని కలిపి రూ.2,750 ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మండలం, నియోజకవర్గ స్థాయిలో ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్‌లు గ్రామ వలంటీర్లతో కలసి లబ్ధిదారులకు అందించాలన్నారు. ఈ నెల పింఛన్ పెంపుతో మండలంలో 12,767 మంది లబ్ధిదారులకు రూ.3.51 కోట్లు మేర ప్రయోజనం కలుగుతుందన్నారు. పింఛను పొందేందుకు పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా అర్హులను గుర్తించి అందించాలన్నాదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. పింఛన్లపై టీడీపీ, ఎల్లోమీడియా చేస్తున్న ప్రచారాలను ఏ ఒక్కరూ నమ్మరాదన్నారు. ప్రజల్లో జగన్‌మోహన్‌రెడ్డిపై ఉన్న అభిమానాన్ని చూసి ఓర్వలేక చేస్తున్న దుష్ప్రచారాన్ని మానుకోవాలని హెచ్చరించారు. సంక్షేమ ప్రభుత్వంగా ప్రజల్లో గుండెల్లో నిలుస్తుందన్నారు. గత ప్రభుత్వంలో పిఠాపురంలో 108 మంది భర్తలు బతికుండగానే భార్యలకు జన్మభూమి కమిటీ వితంతువులకు పింఛన్లు మంజూరు చేసి ఇచ్చిన ఘనత వారిదేనన్నారు. ప్రజల వద్దకే పాలన సాగిస్తూ అధికారులను, కన్వీనర్లను నేరుగా అందజేసే విధంగా చేశారన్నారు.

1265 బోట్లకు ఆయిల్ సబ్సిడీ

వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే మండలంలోని తీర ప్రాంతంలో ఉన్న 1270 బోట్లకు గాను 1265 బోట్లకు ఆయిల్ సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుంది. గత ప్రభుత్వంలో 65 బోట్లకు మాత్రమే సబ్సిడీని అందించే వారన్నారు. మాజీ ఎమ్మెల్యే వర్మ ఆయిల్ సబ్సిడీపై మత్స్యకారులను మభ్యపెట్టేందుకు మతిస్థిమితం లేని మాటలు మాట్లాడుతున్నాడు. కార్యక్రమంలో ఎంపీపీ కారే సుధ, జెడ్పీటీసీ గుబ్బల తులసీకుమార్, వైస్ ఎంపీపీలు మాదిరెడ్డి దొరబాబు, చెట్టుబత్తిన సురేష్‌కుమార్, కో ఆప్షన్ సభ్యుడు కారే శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, మండల వ్యవసాయ అడ్వైజరీ కమిటీ చైర్మన్ జ్యోతుల బాబులు, రాష్ట్ర కార్యదర్శి రావు చిన్నారావు, మాజీ ఎంపీపీ అబ్బిరెడ్డి భావన్నారాయణరెడ్డి, ఎస్సీ, ఎస్టీ డివిజన్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బండి దావీదు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న నేత జగన్

రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ చైర్‌పర్సన్ రాజేశ్వరి

సామర్లకోట: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని, అది చూసి ఓర్వలేని ప్రతిపక్ష నేతలు ప్రజలను తప్పు దారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అయ్యారక కార్పొరేషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ ఆవాల రాజేశ్వరి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా మంజూరైన పింఛన్లను ఆమె బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. ఆమె మాట్లాడుతూ ఏటా రూ.250 పింఛను పెంచుతూ రూ.మూడు వేలు చేస్తానని ఇచ్చిన హామీని అమలు చేస్తూ ప్రస్తుతం రూ.2,750 ఇస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం నాయకులు పింఛన్లు తీసివేస్తున్నారని లబ్ధిదారులను అయోమయానికి గురి చేశారన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులు తప్పుడు ప్రచారాలకు స్వస్తి చెప్పాలన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలకు ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆవాల లక్ష్మీనారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్ల పెంపు ఘనత సీఎం జగన్‌దే

పెద్దాపురం: ఏటా పింఛన్ల పెంపు ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని పెద్దాపురం మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసీ మంగతాయరు, వైస్ చైర్మన్ కనకాల మహాలక్ష్మి అన్నారు. పట్టణంలోని ఆయా వార్డుల్లో నూతనంగా మంజూరైన పింఛన్లను బుధవారం వారు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ జంపా సురేంద్ర అధ్యక్షతన జరిగిన పంపిణీ సభలో వారు మాట్లాడుతూ మాట తప్పని, మడమ తిప్పని నేతగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల నుంచి రూ.2750 ఇవ్వడం ఆనందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆరెళ్లి వీర్రాఘవులు, పప్పల దుర్గారావు, యండమూరి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు కాండ్రకోటలో మండల స్థాయి పింఛన్ల పంపిణీ

మండల స్థాయి పింఛన్ల పంపిణీ సభ ఈనెల 5వ తేదీన మండలంలోని కాండ్రకోట గ్రామంలో నిర్వహించనున్నట్టు పెద్దాపురం ఎంపీడీఓ కె.హిమమహేశ్వరి తెలిపారు. బుధవారం ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ స్థానిక నూకాలమ్మ గుడి వద్ద ఉదయం 11.30 గంటలకు పింఛన్ల పంపిణీ సభ ఉంటుందన్నారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆమె తెలిపారు.

రోగికి పింఛన్ అందజేత

కొత్తపల్లి: నాగులపల్లికి చెందిన అబ్బిరెడ్డి నారాయమూర్తి కాకినాడలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. తనకు వలంటీర్ అయిన పోలేటి గోపి తన సొంత ఖర్చులతో ఆసుపత్రి వద్దకు వెళ్లి బుధవారం పింఛను అందజేశాడు. దీంతో కుటుంబ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు గోపిని అభినందించారు.

6 నుంచి క్రీడాపోటీలు

నాగమల్లితోట జంక్షన్: పాలిటెక్నిక్ అంతర్ కళాశాలల మహిళా క్రీడాపోటీలు ఈనెల 6 నుంచి 8 వరకు నిర్వహిస్తున్నట్టు కాకినాడ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ టీవీ రాజశేఖర్ బుధవారం తెలిపారు. బాలురకు ఆంధ్రాపాలిటెక్నిక్ ఆవరణలో, బాలికలకు జీపీటీలో వసతి ఏర్పాట్లు చేశామన్నారు.